ఇష్టానుసారంగా పార్కింగ్

- ఇబ్బందుల్లో వాహనదారులు

ప్రైవేట్ దవాఖాన పక్కన ఉన్న ఓ బట్టల షాపు ఎదుట ఇష్టానుసారంగా పార్కింగ్

గద్వాలటౌన్, మే 18: జిల్లా కేంద్రంలో పట్టణ ప్రజలతో పాటు వివిధ మండ లాల ప్రజల రాక పోకలు పెరిగాయి. దాంతో పా టు వాహనాల సంఖ్య విపరీతంగా పెరి గి ంది. వాహనాలను ఆపేం దుకు ప్రత్యేక పా ర్కింగ్ స్థలం కరువైంది. అలాగే రోడ్డు ఆక్ర మ ణ లు, దుకాణదారుల నో పార్కింగ్ బో ర్డులు వెరసి వాహన దారుల ఇబ్బం దులకు గురిచేస్తున్నాయి. కొందరు వ్యాపారులు త మ వ్యాపార సంస్థల ఎదుట వాహనాలు రాకుండా రోడ్డు వరకు స్తంభాలను ఏర్పా టు చేశారు. ముఖ్యంగా గాంధీచౌక్ నుంచి ఎల్లప్ప దవా ఖాన మీదుగా కూరగాయల మార్కెట్ వరకు రాకపోకలు సాగించేం దు కు నానా అవస్థలు పడాల్సి వస్తుంది. కూర గాయల మార్కెట్ చేరుకునేందుకు అర గం ట సమయం పడుతుందంటే ఏ విధంగా ట్రాఫిక్ ఉంటుందో అర్థమ వుతుంది. అ లాగే రాజవీధి, గద్వాల కోట ఎదుట, పాత బస్టాండ్, గాంధీచౌక్ నుంచి గంజిపేట రో డ్లు ఇలా ఏ రోడ్డు చూసినా రాకపోకలకు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. ట్రా ఫిక్ నిబంధనలు తప్పక పాటించా లి.. రోడ్డు ప్రమా దాల జరు గకుండా చూసు కో వాలి..నిబం ధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్య లు తప్పవని చెప్పే అధికారులు ఎటు పో యారని ప్రజలు, వాహన దారులు ప్రశ్నిస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిం చి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగు చ ర్యలు తీసుకోవాలని కోరు తున్నారు.

బీసీలకు రాజ్యాధికారమే బీసీఎఫ్ లక్ష్యం

- బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగన మోని చెన్న రాములు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్న రాములు

కొత్తకోట, మే18 : వెనుకబడిన కు లాల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 22న కొత్త కోట పట్టణంలోని బీపీఆర్ గార్డెన్ ఫం క్షన్ హాల్‌లో బీసీ చైతన్య సదస్సు నిర్వహి స్తున్నారని బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగ న మోని చెన్నరా ములు అన్నారు. ఆదివా రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లా డారు. 78 ఏండ్లు గా స్వతంత్ర భారతదేశంలో బీసీలకు తీర ని అన్యాయం జరి గిందన్నారు. గత ప్రభు త్వాలు బీసీ కమిషన్ల రిపోర్టును తాత్సారం చేసి ఇచ్చిన రిపోర్టులను సంపూర్ణంగా ఆ మోదించకుండా బీసీల డిమాండ్లను నెర వే ర్చకుండా నిర్లక్ష్యం చేస్తూ వచ్చాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీమాంధ్ర పాల కుల దోపిడీ, పీడన వలన వెనుక బ్డిన బీ సీలు, తెలంగాణ రాష్ట్రం వస్తే బాగుపడ తా యని, బీసీల అభివృద్ధి జరు గతుందని ఆ శిం చి ూ ఫలితం లేక పోయిందన్నారు. బీ సీలు గతం కన్నా ఇంకా వెనుకబడిన దా రిద్ర్య రేఖకు దిగువన జీవిస్తూ, ఆకలి చావు లు, ఆత్మహత్యలకు గురవుతున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం మే లు చేస్తుందని ఆశిస్తే 42శాతం బీసీలకు వి ద్య, ఉద్యోగ, ఉపాధి అవకా శాలలో రిజర్వే షన్లు కల్పిస్తామని కులగణన చేసి, అసెంబ్లీ లో తీర్మానం చేసినప్పటికీ ఎలాంటి అధి కారిక ఉత్తర్వులు వెలువడలేదని, ఎలాంటి అమలుకు నోచుకో తేని ఆయన తెలిపా రు. పార్ల మెం ట్‌లో ఆర్డినెన్స్ ద్వారా బిల్లు ప్రవేశపెట్టి చట్టం రూపొం దించి, చట్ట బద్ధ త కల్పించడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత అని ఆయన గుర్తుచే శారు. బీసీలకు రా జ్యా ధికారమే అన్ని సమస్యలకు పరి ష్కా రమని, అందుకే బీసీఎఫ్ లక్ష్యం రాజ్యాధికా రంగా పనిచేస్తుందన్నారు. ఈ సమస్య లను బీసీ చైతన్య సదస్సులో చర్చించి బీసీ ల సమస్యలపై తీర్మానాలు ప్రవేశపెట్టి కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తెస్తామని ఆ యన పేర్కొన్నారు. బీసీల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరిం చ పో తే దశల వారీగా పోరా టాలు చేస్తామని ఆ యన తెలిపారు. కార్య క్రమంలో రాష్ట్ర కా ర్యదర్శి రామన్ గౌడ్, పాలమూరు జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య యాదవ్, జిల్లా మైనార్టీ ఫెడ రేషన్ అధ్యక్షుడు ఖదీర్ పాషా, వెంకటేశ్ యాదవ్ పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

వనపర్తి టౌన్, మే 18 : జిల్లా కేంద్రం లోని 9వ వార్డు భగీరథ కాల నీ లో నెలకొ న్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భగీరథ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కా ల నీ వాసులు ఆదివారం క్యాంప్ కార్యాల యంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా డ్డికి వి న తిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భం గా కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు మోహన్, సాయిప్ర సాద్ మాట్లాడుతూ కాలనీలో తా గునీటి సమస్యలు నెలకొన్నాయని, మిషన్ భగీరథ నీటి పైపులైన్ లేదని, సీసీరోడ్లు, డ్రైనేజీలకు నోచుకోవడం లేదని, ఎక్కడి మురుగు అక్కడే నిలిచి ఉంటుందని, గతంలో ప్రజాప్ర తి ధు లకు విన తిపత్రా లు అందజేసినా సమస్యలు పరిష్కరించలే దని వారన్నారు. వార్డుకు నిధులు మంజూ రైన పాలకులకు చిత్తశుద్ధి లేక నిధులు కేటా యించడం లేదని అన్నారు. అమృత్ పథ కంలో భాగంగా మంచినీటి వసతి కల్పిం చాలని, వెయ్యి కోట్లలో కాలనీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలన్నారు. ఎమ్మె ల్యే స్పందిస్తూ నీటివసతి కల్పించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భగీరథ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు ఎద్దుల సత్యం, కార్యని ర్వాహక అధ్యక్షుడు చేపల సురేశ్ ఉన్నారు.

మురుగు పెరుగుతోంది..

- ఇండ్ల పునాదుల కిందకు చేరుతున్న మురుగు
- సమస్య పరిష్కరించాలని స్థానికుల డిమాండ్

కూడలిలో మురుగుతో నిండిన డ్రైనేజీ

అలంపూర్, మే 18 : ఉండవెల్లి మండలం పుల్లూరు పంచాయతీ అలం పుల్ చౌరస్తా కూడలిలో రోజు రోజుకూ మురుగు సమస్య పెరుగుతోంది. చాలా ఏండ్లుగా కూడ లిలో సరైన డ్రైనేజీలు లేక వర్షం పడినప్పుడు కాల్వలు పొంగి మురుగు రోడ్లపైనే పారు తుంటుంది. రోడ్ల వెంబడి ఆనుకుని ఉన్న వ్యాపారులు రోడ్లపైకి విస్తరించి నిర్మాణాలు, షెడ్లు, ఇంటి మెట్లు, టీ స్టాండ్లు, ఏర్పాటు చేసు కోవడంతో తరచుగా ట్రాఫిక్ సమస్య కూడా తలెత్తు తుంది. కొత్తగా డ్రైనేజీ నిర్మా ణానికి స్థలం కొరవడింది. నాలుగు లైన్ల విస్తరణ సమ యంలో 44వ జాతీయ రహదారి నిర్వాహకులు చౌరస్తా కూడ లిలో రెండు వైపులా సర్వీస్ రోడ్ల వెంబడి నిర్మిం చి డ్రైనేజీలతో ఎటువంటి ఉప యోగం లేదు. ఒక్కో సంద ర్భంలో మురుగు పొంగి డ్రైనేజీ పక్కన ఆంజనేయ స్వామి ఆలయంలోకి చేరుతు న్నాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. చుట్టుపక్కల పంట పొలాల వర్షపునీరు కూడా చౌరస్తా కూడలికే వచ్చి చేరుతుంటాయి. ఇక్కడి నుంచి పూర్వం పంచాయతీ నక్షలో ఉన్న వంకలు మ్యాప్‌ల ద్వారా వాగుల్లో చేరి చివరకు తుంగభద్రా నదిలో కలవాల్సి ఉంటుంది. అయితే కొంతమంది అక్రమ ణదారులు స్వలా భాలకోసం ఆక్రమిం చుకోవడం, మరి కొంతమంది డ్రైనేజీ లను మూసి వేసి వేయడంతో మురు గునీరు ముందుకు పోలేక మురుగు కాల్వల్లోనే జనావాస నిర్మాణాల కిందకు చే రుతున్నాయని స్థానికులు ఆరో పిస్తున్నారు. సుమారు ఆరు అడుగుల లోతు ఉన్న డ్రైనేజీలో గత పదేండ్ల నుంచి పూడిక తీయక పోవడంతో చెత్తా చెదారం చేరి మురుగు ముందుకుపో వ డానికి అడ్డం కి మారిందని విచారం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలను ఇటు పంచాయతీ వారు గానీ, అటు నేషనల్ హైవే నిర్వాహకులువారు గాని పట్టిం చుకోవడం లేదని స్థాని కులు ఆరో పిస్తున్నారు.

సంబంధిత శాఖ అధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరిం చాలని స్థానికులు కోరు తున్నారు.

ఖిల్లాలో భారీ వర్షం

ఖిల్లాఘణపురంలో కురుస్తున్న వర్షం

పెద్దమందడిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచిన దృశ్యం

ఖిల్లాఘణపురం, మే 18: మండలకేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఉరు ము, మెరు పుతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షాకాలం రాక ముందే వర్షాలు కురుస్తుండడంతో రైతులు తమ పొలాలను సాగుచేసే పనుల్లో నిమగ్నమయ్యేం దుకు సిద్ధమ వుతున్నారు. ఇప్పటికే రైతులకు కావాల్సిన విత్తనాలు సింగిల్‌విండో, వ్యవసాయ కార్యా యాలలో సిద్ధం చేసేలా అధికారులు చర్యలు తీసుకుం టున్నారు. అదేవిధంగా మండ లంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొను గోలు కేంద్రాల్లో అక్కడక్కడ వడ్లు కొనుగోలు కాకపోవడంతో వడ్లు ఎక్కడ తడిసిపో తాయోనని రైతులు ఆందో ళ చెందు తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొను గోలు కేంద్రాల్లో మిగిలిపో యి ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని రైతులు కోరు తున్నారు.

ఆందోళనలో రైతులు

పెద్దమందడి, మే 18: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం భారీ వర్షం కురిసింది. ఉరు ము, మెరు పుతో కూడిన వర్షం రావడంతో గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోతుందని ముందస్తుగా టార్పాలిన్ కవర్లతో ధాన్యాన్ని కప్పి ఉంచారు. కొను గోలు కేంద్రాలలో వడ్లను తూకం వేసి బస్తాల్లో పెట్టిన ప్పటికీ లారీల కొరతతో మిల్లులకు తర లించక పోవడంతో రై తులు ఆందో ళ వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కొను గోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకముందే త్వరగా తూకాలు చే సి, మిల్లులకు తర లించాలని రైతులు కోరు తున్నారు. అదేవి ధంగా అకాల వర్షాలతో రైతులు పొలాల్లో వానకాలం పం టలు సాగు చేసేం దుకు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

హైవే పై కారుపై పడిన కంటైనర్

ఎర్రవల్లి చౌరస్తా జాతీయరహదారిపై నిలిచిపోయిన వాహనాలు

- ఐదు కిలోమీటర్లు ట్రాఫిక్ జాం

ఎర్రవల్లి చౌరస్తా, మే 18 : జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరగడంతో ఐదు కిలో మీటర్లు ట్రాఫిక్ జాం అయిన ఘటన చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకా రం.. ఎర్రవల్లి చౌరస్తా పదో పటాలం గేట్ ఎదురుగా రెండు కార్లు ఢీకొన్నాయి. దీంతో రహదారిపై కార్లు నిలబెట్టి వా గ్వాదం చేసుకున్నారు. ఆ సమయంలో బెంగళూరు నుంచి ఛత్తీస్‌గడ్ బాలూదా జిల్లా వెళ్తున్న కంటెయినర్‌పై ఉన్న ఐర న్‌లోడ్ బాక్స్‌బెల్ట్ ప్రమాదవ శాత్తు తెగిపోయింది. దీంతో రోడ్డుపై ఆగిఉన్న కారుపై ఐరన్‌లోడ్ బాక్స్ పడటంతో 5కిలో మీటర్లు వరకు ట్రాఫిక్‌జామ్ అయ్యింది. కారులో ఇద్దరు అమ్మాయిలు ఉన్నప్పటికీ ఎటువంటి ప్రాణనష్టం కాలేదు. పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ క్లియర్ చేసే పనిలో ఉన్నారు. రెండు గంటలైన ట్రాఫిక్ క్లియర్ కాకపోవడంతో ప్రయా ణికులు తీవ్ర ఇబ్బందులకు గుర య్యారు.

తాగునీటికి కటకట

- రెండు నెలలుగా ఇబ్బందులు పడుతున్న దళిత కాలనీవాసులు
- నీళ్లొచ్చే సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేయాలని ప్రజల మొర

బోరు బావి నుంచి నీటిని తెచ్చుకునేందుకు బిందెలతో వెళ్తున్న యువకులు

వడ్డేపల్లి, మే 18 : మండలంలోని జిల్లెడదిన్నె గ్రామం లోని దళితవాడలో రెండు నెలలుగా తాగునీటి ఎద్దడి నెల కొన్నదని కాలనీవాసులు వాపో తున్నారు. గ్రామంలో చాలా ఇండ్లల్లోని నల్లాలకు మోటార్లు బిగించడం, నల్లాలకు ఉన్న వాల్వ్ గుండ్లు తొల గించడంతో తమకు నీళ్లు రావడం లేదని కాలనీవాసులు పోతున్నారు. మిషన్ భగీరథ నీళ్లొచ్చే సమ యంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తే తమకు కుడా నీళ్లు అందుతాయని అందుకని ఆ సమయాల్లో కరెం ట్ సరఫరా నిలిపివేయాలని కోరు తున్నారు.

మండలంలోని జిల్లెడదిన్నెలోని దళితవాడ లో మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ఎండా కాలం నుంచి రెండు నెలలుగా తాగునీటి ఇబ్బం దులు పడుతున్నామని అధికారులు పట్టించుకో వడం లేదని వారు ఆరోపిస్తున్నారు. తాగు నీటి కోసం చర్చి వద్ద ఉన్న బోరు నుంచి సైకిళ్ల ద్వారా మంచి నీటిని తెచ్చుకుంటున్నామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శికి సమస్య వివరిం చా ఒక్కరోజు మాత్రం కాలనీలోకి వచ్చి వెళ్లారని సమస్య మాత్రం పరి ష్కారం కాలేదన్నారు. మో టర్లు వేసుకున్న 16మందికి, పైపులను నుంచి వాల్వ్ తీసేసిన పది మందికి నోటీసులను అంద జేశామన్నారు కాని సమస్య పరిష్కారం కాలేదు.

పాతబోర్లు రిపేరు చేయించాలి

కాలనీలో మిషన్ భగీర థ నీళ్లు రావాలంటే ఆ సమ యంలో కరెంట్ తీసివేయా లి. ట్యాప్‌లకు మోటర్లు, వాల్వ్స్ తీసివేయడం వల్ల మంచినీరు సర ఫా కావ డం లేదు. పంచాయతీ కా ర్యదర్శికి తెలిపినప్పటికీ చూద్దాం, చేద్దాం అంటు న్నాడే కాని ఫలితం లేదు. ఉత్తుత్తి నోటీసులు ఇచ్చారు కాని చర్యలు తీసు కోలేదు.

-సుధాకర్, జిల్లెడదిన్నె గ్రామస్తుడు

మాగోడు పట్టించుకోండి

కాల నీ లో తాగునీటి ఇ బ్బం దు లు ఉన్నాయని తెలి పినప్పటికీ ఎవరూ పట్టిం చు కోవడంలేదు. అధికారులు తూతూ మంత్రంగా మో ట ర్లు వేస్తే కేసులు చేస్తాం, నో టీసులు ఇస్తామని ఆర్భా టం చేశారు, అంతే కాని స మస్యను మాత్రం పరిష్క రిం చ లేదు.

-నరేశ్, జిల్లెడదిన్నె గ్రామస్తుడు

ఇసుక టిప్పర్ పట్టివేత

గద్వాల అర్బన్, మే 18 : ఇసుకను అక్రమంగా తర లిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకున్నట్లు గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ పేర్కొన్నారు. అదివారం ఉదయం జమ్మి చేడు సమీపంలోని గోదాంలో ఎలాంటి అనుమ తు లు లేకుండా ఇసుకను నిల్వ ఉంచినట్లు విశ్వసనీయ సమా చారం మేరకు ఘటనా స్థలానికి చేరు కొని ఇసుక డంపు ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఆ ఇసుక డంపును అను మ తు లు లేకుండా అక్రమంగా రెండు టిప్పర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్న విషయాన్ని గుర్తించి రెండు టిప్పర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. టిప్పర్ల యాజమని ఉండవెల్లి మండలానికి చెందిన ఆర్‌వీ శేషు తోపాటు డ్రైవర్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఏఎస్సైకు ఘన నివాళి

గద్వాల అర్బన్, మే 18 : పోలీస్ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్సై సమ్మద్ గత నెల రోడ్డు ప్ర మా దానికి గురై హైదరా బాద్‌లోని దవా ఖానలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. విషయం తెలు సుకున్న మానవ పాటు ఏఎస్సై అంజయ్య స్టేషన్ సిబ్బంది ఎస్పీ తోట శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మానవపాడు మండల కేంద్రంలోని సమ్మద్ నివా సా నికి చేరు కొని పార్థివదేహానికి పూల మా వేసి నివా ళు ర్పిం చు. ఈ సందర్భంగా ఏఎస్సై అంజయ్య మాట్లా డుతూ సమ్మద్ మృతి పోలీస్ శాఖకు తీరని లోటని, 35 ఏండ్లుగా పోలీస్ శాఖకు విశేష సేవలు అందిం చా ర్నారు. అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం రూ.20వేలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి ఓదార్చారు.

వీధుల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు

- స్పందించని అధికారులు

బిజ్వారంలో వార్డులో కిందకు వేలాడుతున్న విద్యుత్ వైర్లు

మల్దకల్, మే 18 : మండలంలోని బిజ్వారం గ్రా మంలోని 7వ వార్డులో ఎల్‌టీలైన్ వైర్లు కిందకు వే లా డుతుండడటంతో ప్రజలు ఆందో ళ చెందుతు న్నారు. వారం రోజుల కిందట ఈదురు గాలులు వీ చడంతో వైర్లు పూర్తిగా కిందకు వేలాడ తున్నాయి. చేయ్యి ఎత్తితే అందే పరిస్థితి నెల కొందని, వైర్లు తెగి ఎక్కడ ప్రజలపై పడుతా యోనని గ్రామస్తులు ఆం దో ళ వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం విద్యుత్ ఏ ఈకి, లైన్‌మెన్‌కు వివరిం చా పట్టిం చుకోవడం లే దని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో విద్యుత్ తీగల వల్ల జరగరానిది ఏదైన జరిగితే ఎవరు బాధ్యు లు అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్న తాధికారులు స్పం దించి వార్డులో తీగలను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

టీడీపీతో నాకు ఎలాంటి సంబంధం లేదు

- బీఆర్ఎస్ నాయకుడు మండ్ల నర్సింహ

పాన్‌గల్, మే 18 : టీడీపీతో నాకు ఎలాంటి సంబంధంలే దని బీఆర్ఎస్ నాయకుడు మండ్ల నర్సింహ అన్నారు. ఆది వారం ఆయన విలేకరుల సమా శేంలో మాట్లాడుతూ ఇటీ వల ఏర్పాటు చేసిన తెలు గుదేశం పార్టీ మండల కమిటీ లో ప్రధాన కార్యదర్శిగా తనను ఎన్నిక చేసిన టువంటి ప్రకటన తీవ్రంగా కలిచివేసిందని నర్సింహ తెలిపారు. తనకు తెలియ కుండా తన పేరును టీడీపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రక టి ంచ డం ఎంతవరకు సమంజసమన్నారు. తాను బీఆర్ ఎస్ పార్టీలో ఉన్నానని, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి నాయకత్వంలో క్రీయాశీలకంగా పనిచేస్తున్నానని తెలిపారు. టీడీపీ నాయకులు ఇటీవల ఏకప క్షంగా మండల కమిటీ ఏర్పాటు చేసి తన పేరును వాడుకోవడం వారి విజ్ఞతకే వదిలే స్తున్నానని, ఇది సరైన పద్ధతి కాదని తెలిపారు. రాబోయే కాలంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావ డం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలతో ప్ర జలను మభ్య పెడుతూ కాలం వెల్ల దీస్తున్నదని ఆరో పిం చు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

పాన్‌గల్, మే 18 : మండలంలోని రేమద్దులలో కొన్ని రో జులుగా తాగునీటి ఎద్దడితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పరిష్కరిం చాలని రైతుసంఘం నాయకులు భాస్కర్, శ్రీనివాసులు కోరారు. రేమద్దులలో ఇటీవల మెయిన్‌రోడ్డు గుండా వెళ్లే బోర్ వాటర్‌లైన్ పైపులు పగిలి తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. దీంతో బీసీ కాల నీలోని కోనేరు పరిసర వీధుల్లో ప్రజలకు తాగునీరు అందక ఇక్కట్లకు గుర వుతున్నారని తెలి పారు. వాటర్‌లైన్‌కు మరమ్మతులు చేప ట్టాలని, గతంలో సంబం ధిత అధికారులకు తెలిపినా సమస్య పరిష్కారం కాలే దని వారు వాపోయారు. తాగునీటి సమస్య పరిష్కరించ కుంటే గ్రామపం చాయతీ ఎదుట ఆందో ళ న కార్యక్ర మాలు చేపడతామన్నారు. కార్య క్రమంలో కేవీపీఎస్ నాయకులు మల్లేశ్, ఆవాజ్ సంఘం నాయకులు ఎండీ.ఖాజా, రాజేశ్వ ర్‌రావు తదితరులు ఉన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్యకు ఘనంగా నివాళులర్పించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

వనపర్తి టౌన్, మే 18 : మే 19న సోమవారం పుచ్చల పల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని అన్ని మండ లాలు, గ్రామాల్లో వర్ధంతి సభలు, సమావేశాలు నిర్వహించి ఘనంగా నివాళులర్పిం చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ఆదివారం ప్రకటనలో పిలు పునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్యరెడ్డి కుటుం బంలో జన్మిం చి ప్పటికీ కులాన్ని తెలిపే రెడ్డి పేరును తొల గి చి మహానుభా వు డన్నారు. భూస్వామ్య వ్యవస్థలో భూస్వామ్య కుటుంబంలో జన్మిం చి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరే కంగా సోషలిజం కోసం పోరాడాడని, తనకు పిల్లలు పుడితే సమాజం కోసం పనిచేసేం దుకు అటంకం అవుతుందని పిల్లలు వద్దనుకొని ఆప రేష న్ చేయిం చుకున్నాడని గుర్తు చేశారు. తన ఆస్తిని పేద ప్రజలకు పంచిన మహా నాయకు డని, నెల్లూరు జిల్లాలో తన సొంతూరు అలగానిపాడు గ్రామంలో తన ఇల్లును గ్రంథాలయానికి ఇచ్చిన గొప్ప త్యాగశీలి అని కొనియాడారు. మొట్టమొదటి పార్లమెం ట్‌లో రాజ్యసభ సభ్య డి ా ఎన్నికై తన సైకిల్ మీదనే పార్లమెం ట్‌కు వెళ్లిన నిరాడంబరుడు, ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో శాస న భ్య డి ా ఉన్నప్పుడు తన సైకిల్ మీదనే అసెంబ్లీకి వెళ్లారని అలాంటి గొప్ప నాయకు డి ా స్మరిం చుకోవడం మన అదృష్టం అన్నారు. అన్ని కులాల ప్రజలతో సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారని, దళితులకు హక్కు ఉండాలని పోరాడారన్నారు. సుందరయ్య స్ఫూర్తితో భవిష్యత్తు తరాల వారు ఎన్నో నేర్చుకోవాలని, అందుకని అన్ని శాఖలు పుచ్చ లపల్లి సుందరయ్యకు ఘనంగా నివా ళులర్పించాలని జిల్లా కమిటీ నిర్ణయించిందని తెలిపారు.

గణితంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

పాన్‌గల్, మే 18: పదోతరగతి గణితం సబ్జెక్టులో ఎక్కు వమంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, రానున్న అడ్వా న్స్ సప్లమెంటరీ పరీక్షలకుగానూ విద్యార్థులను ప్రత్యేక శిక్షణ ద్వారా సిద్ధం చేయాలని ఎంఈవో శ్రీనివాసులు తెలిపారు. పదోతరగతి గణితంలో విద్యార్థులు ఫెయిల్ అయిన దృష్ట్యా సోమవారం నుంచి మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్ర మాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మండలం లోని అన్ని ప్రభుత్వ ఉన్నత, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఆయా పాఠశాలల ఉపాధ్యా యులు చొరవ తీసు కోవాలని సూచిం చు.

నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి

అయిజ, మే 18 : వానకాలం సమీపిస్తున్న తరు ణంలో రైతులు నాణ్య మైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని ఏవో జనార్దన్ ఆదివారం ప్రకటనలో రైతులకు సూచిం చు. లైసె న్స్ కలిగిన డీలర్ల వద్ద విత్తనాలను కొనుగోలు చేయాలని, ఒరి జి ల్ రశీదు తీసుకుని భద్రపర్చుకోవాలని సూచించా రు. విత్తన ఎంపికలో నాణ్య మైన రకాలను ఎంచుకోవాలని పేర్కొన్నారు. లైసెన్స్‌లేని డీలర్ల వద్ద విత్తనాలను కొను గోలు చేయరాదని, బీటీ -3 పత్తి విత్తనాల విషయంలో అప్రమ త్తంగా ఉండాలన్నారు. నకిలీ విత్తనాలను విక్రయించే డీలర్ల గురించి సమా చారం అందిం చాలని ఆయన సూచిం చు.

విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి

పెద్దమందడి, మే 18 : వర్షాకాలం సమీపిస్తున్న వేళలో వానకాలం పంటలు సాగుచేసే రైతులు నాణ్య మైన విత్త నాలు ఎంపిక చేసుకునేలా జాగ్రత్తలు తీసు కోవాలని ఏవో సైదులు యాదవ్ సూచించారు. ఆదివారం ఆయన రైతులకు విత్తనాల కొనుగోలు, పంటల సాగుపై పలు సూచనలు చేశారు. అనుమతి పొందిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొను గోలు చేయాలని సూచించారు. కొను గోలు సమయం లో రశీదు తప్పనిసరిగా తీసు కోవాలని రశీదుపై డీలర్, రైతు సంతకాలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. రశీ దును పంట కాలం పూర్తయ్యేంత వరకు భద్రపర్చుకోవా లని సూచిం చు.

జోరుగా మామిడి పండ్ల విక్రయాలు

వనపర్తి టౌన్, మే 18 : జిల్లావ్యాప్తంగా మామిడి పండ్ల విక్రయాలు జోరుగా కొన సాగుతున్నాయి. జిల్లా కేంద్రం లోని కొత్త బస్టాండ్, డిపో రోడ్డు, రాజీవ్ చౌరస్తా, గాంధీ చౌక్, అంబేద్కర్ చౌరస్తా ప్రాంతాల్లో జోరుగా మామిడి పండ్ల విక్ర యాలు కొన సాగుతున్నాయి. సీజన్ చివరి దశకు చేరు కోవడంతో మామిడి పండ్లు కొనేం దుకు విక్రయ దా రులు చొరవ చూపుతున్నారు. పండ్ల రకాలను బట్టి రూ.50 నుంచి రూ.100వరకు ధరతో విక్రయాలు చేప డుతున్నారు. సీజనల్ పండ్లు తినడం వల్ల ఆరోగ్యం, పోషక విలువలు మెండుగా ఉంటాయని ఎక్కువ మంది కొనేం దుకు ఆసక్తి చూపుతున్నారు.

అంబేద్కర్ చౌరస్తా వద్ద మామిడి పండ్ల విక్రయాలు చేపడుతున్న దృశ్యం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను
★ ప్రముఖ హోండా టూ వీలర్ ఆథరైజ్డ్ షోరూం ఎలాన్ హోండా, మహబూబ్‌నగర్ నందు పనిచేయుటకు అకౌంటెంట్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెక్నీషియన్స్, కావలెను. అర్హత : ITI. డిప్లమా. ఏదైనా డిగ్రీ . అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాతో నేరుగా ఆఫీస్ నందు ఉదయం 10:00 గం॥ల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సంప్రదించగలరు. అడ్రస్ ఎలాన్ హోండా షోరూం, ఏనుగొండ, మహబూబ్ నగర్. Cell:8498078111
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లితిలో క్షుణ్ణంగా విచారిం చు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేస